మన చుట్టమా? పక్కమా?'' అని తిడుతూనే ఉన్న తల్లిని ఆపుతూ..

''అమ్మా ఆపుతావా! పోనీలే.. అయ్యిందేదో అయ్యింది. దాన్ని కొట్టి చంపితే?. డబ్బులు తిరిగొస్తాయా? నా రాత ఇలా రాసుంటే, దాన్నని ఏం లాభం??'' అంది వాసంతి.

''అమ్మా.. నాకు తోచింది చేశాను. హెల్ప్ చెయ్యాలా? వద్దా? అని లెక్కలేసుకుని చెయ్యలేదు. ఇందాక అన్నావే .. 'మనిషివేనా?' అని. మనిషిగా పుట్టినందుకే ఆ పనిచేశాను. ఒక మనిషి తోటి మనిషికి సాయం చేసుకోకుండా.. ఒకే సంఘంలో బతకడం ఎందుకు?'' అంది మహతి.

''చూడు ఎలా మాట్లాడుతున్నదో!? ఆడపిల్లని ఆడపిల్లలాగే పెంచాలి. కొడుకుల్లేని లోటు తీరుస్తుందని గారాబం చేస్తే.. సంఘసేవ చేస్తున్నది'' అంటూ




'నమస్తే తెలంగాణ, ముల్కనూరు సాహితీపీఠం' సంయుక్తంగా నిర్వహించిన 'కథల పోటీ-2023/24'లో రూ.3 వేల బహుమతి పొందిన కథ.

వాపోయింది తల్లి.

''అక్కా.. నేను చేసిన పనికి క్షమించు. అమ్మ కోపంలో అర్థముంది! చీటీ కట్టి రెడీ చేసిన డబ్బులను బావగారికి ఇవ్వాలనుకున్నారు. ఆ డబ్బుపైనే నీ జీవితం ఆధారపడుంది. కానీ, నాకు ఆ టైంలో ఒక ప్రాణమే ముఖ్యమని అనిపించి అలా చేసేశా!'' అంది.

చెల్లి మాటల్లో మర్మం అర్థమైన వాసంతి..

''పోనీలేవే.. మంచిపనేగా చేశావ్. ఒక ప్రాణం నిలబెట్టావ్! కట్నం ఆశిస్తూ, కట్టుకున్న వాళ్లని హింసిస్తూ, చంపేస్తూ.. పుట్టింట్లో వదిలేసే భర్తలున్నారు. అలాంటి వాళ్లతో ఏ భార్య మనస్ఫూర్తిగా కాపురం చేస్తుంది? ఒక మనిషి ప్రాణం కాపాడిన నీ మనసు ఎంతో గొప్పది. నిన్ను చూసి గర్వపడాలి. నా సంగతి నేను చూసుకుంటాలే'' అని చెల్లిని సమాధాన పరిచింది.

''బాగుందమ్మా వరుస! దారిన పోయే దానయ్యకు సొమ్మంతా ధారపోసి వస్తే.. గొప్ప పని చేశావని చెప్తున్న అక్క ఇంకా గొప్పది! రానీయండి.. మీ నాన్న వచ్చాక చెప్పుకోండి.. చెల్లి మదర్ థెరిసా.. అక్క సతీ సావిత్రి. ఖర్మ ఖర్మ'' అంటూ తలపట్టుకుంది ప్రమీల.

* * *

రాత్రి పది గంటలు. భర్త రాజారాం ఇంటికి రాగానే..

''వచ్చారా!? ఫోన్ చేస్తుంటే తియ్యరూ??'' అంటూ గయ్యిన లేచింది ప్రమీల.

''డ్రైవింగ్‌లో ఉన్నానే! పైగా వెనకాల ప్యాసింజర్స్ ఉన్నారు. డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడతారా?? తర్వాత చేద్దామనుకున్నా! ఇంతలో చార్జింగ్ అయిపోయింది. ఇదిగో ఇలా వస్తూనే ఉన్నా! అన్నం వడ్డించు.. ఆకలిగా ఉంది. అవునూ.. పిల్లలేరి? తిన్నారా? పడుకున్నారా??'' అంటూ అడిగాడు రాజారాం.

''వాళ్లు తినకపోయినా ఊళ్లో అందరి కడుపులూ నింపి వస్తారులే! అప్పుడే వాళ్లకు కడుపు నిండుతుంది. ముందు మీరు తినండి'' అంది కోపంగా.

భార్య మాటల్లో వ్యంగ్యాన్ని పసిగట్టి..

''ఏమైందే! పిల్లలు భోంచేశారా? అని అడిగితే ఏదేదో మాట్లాడుతున్నావ్! మతిగాని పోయిందా?'' అన్నాడు రాజారాం.

''హా! మతిపోయే మాట్లాడుతున్నా! విషయం తెలిస్తే మీకూ పోతుంది.. మతి!'' అంది.

''అబ్బబ్బా.. ముందు సంగతేంటో చెప్పు?'' అన్నాడు భోజనానికి కూర్చుంటూ..

''నీ ముద్దుల చిన్న కూతురు.. అల్లుడుగారికి ఇద్దామనుకున్న లక్ష రూపాయల్ని ముక్కూముఖం తెలియని వాణ్ని హాస్పిటల్‌లో అడ్మిట్ చేసి.. బిల్లు కట్టి లోక కల్యాణం చేసొచ్చింది!''..

'లోక కల్యాణం' అని రెండుసార్లు వత్తి పలికింది.

ఆ మాటతో రాజారాం గబుక్కున లేచి..

''మహతీ!'' అంటూ గట్టిగా పిలుస్తూ.. బెడ్‌రూమ్ వైపు కదిలాడు.

భర్త పిలుపులతో భయపడ్డ ప్రమీల వెనకే నడుస్తూ..

''నేనే కొట్టాను. మీరేమీ అనకండి! చిన్నపిల్ల.. తెలిసో తెలియకో''.. అంటుంటే, అవేవీ పట్టించుకోకుండా..

''మహతీ.. వాసంతీ.. తలుపు తీయండి!'' అని పిలుస్తూనే ఉన్నాడు.

బెడ్‌పైన కూర్చున్న అక్కా చెల్లెళ్లు భయంతో ఒకరినొకరు చూసుకుంటున్నారు. బయటి నుండి రాజారాం తలుపు కొట్టడం ఆపలేదు.

ధైర్యం తెచ్చుకొని మహతి డోర్ తీసింది.

లోపలికి వచ్చిన ప్రమీల.. అక్కడే ఉన్న వాసంతి